Regd. No. H [illegible]. 18.

50th Year of Publication స్వర్ణోత్సవ సంవత్సరం

ఏడు(ప్రతి 50 పైసలు

శుక్రవారం 2-11-1979

వాకిచర్ల వీరయ్యగారి
మరణం నెల్లూరు పట్టణానికే
తీరని లోటు,
వారి కుటుంబానికి నా సానుభూతి
తెలుపుకుంటున్నాను.
|
Rtn. వి. సి. హరిబాబు
జెరాక్స్ (ఫోటోస్టేట్)
కాపీయింగ్ సెంటర్
రాధా థియేటరు దగ్గర - నెల్లూరు

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 50 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 43

Phone : 1843
ఏ విద్యార్థులైనా చేయన్నా
B. A. / B. COM
అపియర్ కావచ్చు.
వివరములకు వ్రాయండి
|
రాజు
ట్యుటోరియల్స్
వి. ఆర్. కాలేజీ దగ్గర
నెల్లూరు
బ్రాంచి : ఫిష్ మార్కెట్ ఎదురుగా

# కడకు ముక్కోణపు పోటీ తప్పనిసరి!

వెంగళరావుగారు ఎంత ప్రతిన బూనినా, ఎన్ని శపథాలు పల్కినా, ఎన్ని ఎత్తులు వేసినా కడపటికి రాష్ట్రంలో ముక్కోణపు పోటీ తప్పదని స్పష్టమైపోయింది. లోక్‌దళ్ కూటమికీ, జనతాపార్టీకి మధ్య అవగాహనగానీ, కొంత పర్యవసాన సర్దుబాట్లుగానీ కుదర్చాలని; ఎన్నికల ఒప్పందం కాకపోయినా కనీసం ఒక 'అవగాహన' అయినా సాధించాలని ఆయన ఇంతకాలం చేసిన ప్రయత్నాలన్నీ గుడ్డుకారిపోయాయి. ఇక ఎవరిదారివారు చూసుకోవడం, ఎవరి పాట్లువారు పడడం తప్పనిసరి అని స్పష్టమైంది.

అసలు ఈ అవగాహన పర్యవసాన కుదు ర్తుందన్న ఆశ ఒక్క వెంగళరావుగారికి తప్ప మరెవరికీ లేదనే చెప్పవచ్చు. ఉత్తరం దక్షిణం ఒకదారిఅయితే ఉలిపికట్టె ఒకదారి అన్నట్లు, దేశమంతటా లోక్‌దళ్, జనతా [illegible] సామిక అంటూ కత్తులు నూరు[illegible] ఒక్కచోటమాత్రం 'అవగా[illegible]'ట్లా కుదురుతుందన్న సందేహం ఎవరికీ లేకాదు; నాయకులకు కూడా మొదట్నుంచీ ఉంది. వెంగళరావుగారిదోరణి చూస్తుంటే, ఆయన ఇవేవీ జాతీయపార్టీలు కానట్లు, కేవలం రాష్ట్రానికే పరిమితమైన ప్రాంతీయ పార్టీలైనట్లుగా విస్తున్నారా అనిపించింది. ఆమాటే గొంతు లచ్చన్న కుండ బద్దలు కొట్టినట్లు చెప్పనేచెప్పాడు నిన్న మొన్న హైదరాబాదులో లోక్‌దళ్ కూటమి ఆధ్వర్యాన జరిగిన సమావేశంలో ఆటు జనతాను విమర్శించి, ఇంతలోనే తిరిగి జనతా పార్టీతో చేతులు కలిపితే జనం మోహం మీద కొట్టరా అన్న అభిప్రాయం వెలి ఉండరు.

ముక్కోణపు పోటీ అనివార్యం కావడమేకాదు; మొత్తం 42 స్థానాలకు

## అందరూ అన్ని స్థానాలకు పోటీచేస్తే లాభపడబోయేది ఇందిరా కాంగ్రెసే!

ఇటు ఇందిరా కాంగ్రెస్‌ను ఎడాపెడా విమర్శించి, మతతత్వ శక్తులకు, నియంతృత్వ శక్తులకు దూరంగా ఉండాలని, ఆ రెంటిన్నీ ఓడించడమే తమ లక్ష్యమని గొంతులు విప్పారు లచ్చన్నగారు. వెంగళరావుగారికి ఇవన్నీ అవసరంలేదు; అసలు కేంద్రంలో ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా ఇప్పట్లో ఆయనకు ఒరిగేది కానీ తరిగేది కానీ ఏమీ మూడుపార్టీలు తమ అభ్యర్థులను నిలబెట్ట డానికి కూడా సమాయత్తమవుతున్నాయి. జనతాపార్టీరాష్ట్రంలోనిఅన్నిస్థానాలకుపోటీ

—కొరవ 7 వ పేజీలో



మోటారు వాహనముల ఆపరేటర్లకు
పదికాలాలుగా సేవజేస్తూ
1-11-79 తేది
దశమ వార్షికోత్సవం
జరుపుకుంటున్న శుభ తరుణంలో
మా ఖాతాదారులకు,
శ్రేయోభిలాషులకు,
అభిమానులకు
శుభాభినందనలు

మెస్సర్స్: ఐ. రాధాకృష్ణారెడ్డి
హెచ్.|పి. సి. డీలర్
బృందావనం - నెల్లూరు-1.
— ఫోన్స్ —
ఆఫీసు: 1515 రెసిడెన్స్: 1177.

# పార్టీ ఫిరాయింపులకు హద్దు పద్దు వున్నట్టులేదు!

ఎవరు ఏ పార్టీలోకి ఎందుకుపోతున్నారో ఆ పోయేవారికే తెలియవలె. అధికారంలో వుండే పార్టీలోకి పోతే లాభం బతకడం అనాదిగా వస్తూన్న ఆచారం ఇతర పార్టీలవారు కూడా చిలవలు పలవలై పోవడం ఎందుకో?

బహుశా: తలాఒకపార్టీలో వుండడం మంచిదనుకున్నారేమో—అందరూ ఒకే పార్టీలో, వుండి, 'రెండుకర్తలు ఒకరిఒకరిలో ఇమడకుండా' తన్నుకునే బదులుహాయిగా వేర్వేరు పార్టీలను స్థాపించుకోవడం, లేక వేర్వేరు పార్టీలలో ప్రముఖమైన స్థానాలను సంపాదించుకోవడం మంచిదని భావించి విభిన్నంగా వర్ధిల్లుతున్నారు నాయక స్థాయికి వచ్చినవారు, రాబోయేవారూ!

ఉదా. శివరామశాస్త్రి, బాబురెడ్డి. ఆనాటి ఎమర్జెన్సీలో ఉభయులకలిసి న్యాయవాద ప్రపంచాన్ని కదిలించారు ఇప్పటి ఎమర్జెన్సీలో, రెండుముక్కలైన పార్టీలో చెరొకప్రక్కన నాయకత్వం వహిస్తున్నారు. అస్లే జయపాల్ రెడ్డి, అయ్యప రెడ్డి కూడబలుక్కొని వేర్వేరు పక్షంలో వుండదలచుకున్నట్లున్నది. వెంగళరావు, కొండలరావుగారలు? అచ్చన్న ఎందుకు మారాడని కొందరడుగుతున్నారు. కాని, అచ్చన్న మారలేదు—అతని పార్టీ మారింది.

పూర్వాశ్రమంలో రంగాగారు గావించిన ప్రబోధం శరీరంలో జీర్ణమై, రక్తంలో రక్తమైనందువల్ల, ఆ ధోరణిప్రకారమే ఆయన నడుచుకుంటున్నారు. ఆ విషయంలో మార్పేమీలేదు. మార్పువచ్చింది తనపార్టీలోగాని, తన అభిప్రాయాలలో కాదు.

○ ○ ○

కొన్ని వార్తలు వింటూవుంటే అమిత బాధాకరంగా వుంటున్నది. బిల్లులేదు గనక ఫిరాయింపులు జరగుతున్నవన్నారు.

**చుండి జగన్నాథం**

అవును, బిల్లువస్తే ఫిరాయింపుదార్లను చట్టం శిక్షిస్తుంది అందుకని బిల్లు వచ్చేవరకూ హద్దూపద్దు లేకుండా ప్రవర్తించమన్నారా? నీవు దోషివి-కాదా?' - 'ఓహో నేనేనా, 'దోషిని'-ఈ పద్ధతిలో నడుస్తున్నది కథ ఇది న్యాయమా, వితాయితీయా? పైగా సన్మాన పరంపరలా?

తెలిసో తెలియకో ఇ-తప్పడు జరిగిందేమో జరిగింది. వినయపూర్వకంగా అందరికీ - అందుకు సంబంధించిన పెద్దలకూ, చిన్నలకూ - మోకరించి మనవి చేస్తున్నాము: ఇక ఈ వైపరీత్యాన్ని, పొత్తుగా పంపాకారంలేని ఈ సంప్రదాయాన్ని దయచేసి ఆపించండి.

పోలీసు ప్రేషమలేదు - నేను నేరం చేసినా నేరస్థుడని నన్ను పట్టుకొని కేసు పెట్టేవారు లేరు - అందువల్ల నా నేరం దోషం కాదు - ఇట్టి వైఖరి పదిమందిలో తిరగనేర్చినవారికి యోగ్యమైనదేనా?

మా మీద క్రోధాగ్నిని వర్షించకండి నెమ్మదిగా, పునఃపరిశీలన చేసుకొని, ఏది మీ అంతరాత్మ న్యాయమని మీకు చెబుతుందో దానిని చేయండి. నిష్పాక్షమైన నిజం చెప్పేవారే మీ శ్రేయోభిలాషులని విశ్వసించండి

• • •

ఎన్నికల ప్రచారం కొంచెం జోరుగా ఆరంభమైనట్లే వున్నది. ప్రధాని చరణ్ సింగ్ లోక్ దళ్ నాయకుడుగా మన రాష్ట్రంలో కొన్ని అభిప్రాయాలు తన పార్టీ పరంగా ప్రాధాన్యమిచ్చి పలికినారు. ఒకటి: గ్రామీణాభివృద్ధి, వ్యవసాయాభివృద్ధి ప్రధానంగా వుంటూ, కుటీర, గ్రామ, లఘు పరిశ్రమలకు ప్రాముఖ్యమిచ్చి, కీలకమైన - అత్యవసరమైన - తప్పనిసరియైన పరిశ్రమలనుమాత్రం భారీరంగంలో నడుపుదాం రెండు: బ్యాంకులు, బీమా

—కొరవ 8 వ పేజీలో

# అంతా గందరగోళం-ఇదీ నేటి రాజకీయం!

ఓట్లకోసం జనతాపార్టీ పన్నుతున్న వలలో, జనసంఘం గుచ్చిన 'ఎరను' ఇందిరాగాంధీ తన్నుక పోతుందా? లాభాల కోసం పంతులను కలవరపెడుతున్న సమస్య ఇది. ఎరను మ్రింగే అవకాశం ఇందిరా గాంధీకి దక్కుతుందా? దేవరాజ్ అర్స్ అంతపని చేస్తారా? అది చెప్పలేం. పరిస్థితి అంత గందరగోళంగా, అగమ్యగోచరంగా వుంది.

ఎవరు అవునన్నా కాదన్నా, రానున్న ఎన్నికలలో కులప్రాబల్యం-విధానం ఉత్తర భారతదేశం వరకైనా తప్పనిసరి. మొత్తం ఓటర్లలో 13 శాతం మాత్రమే వున్నప్పటికీ, హరిజనుల ఓట్లు నిర్ణాయకమైనపాత్ర వహించడం మనమెరిగిందే. అదీగాక, జనతాపార్టీకి ఇప్పుడు జాతీయస్థాయిలో పలుకుబడి, ప్రాభవం కలిగిన నాయకులు కరువయ్యారు. అంతేకాక, ప్రధాన మంత్రికి అవసరమైన పరిపాలనా దక్షత, రాజకీయానుభవం, అన్నిటినీ మించి అదృష్టం ఇవన్నీవున్న వ్యక్తి జనతా పార్టీకి తక్షణావసరం. ఈ లక్షణాలన్నీ వున్నాయి కాబట్టే, జనతా పార్టీలోని జన సంఘం పెద్దలు జగ్జీవన్‌రాంను తమ ఎన్నికలవరకు ఎరగా గుచ్చుకున్నారు. క్రితం ఎన్నికలలో జనతాపార్టీకి జయప్రకాష్ నారాయణ్ దొరికారు. ఈ తడవ ఆ వంతు జగ్జీవన్ బాబుకు వచ్చింది.

హరిజన ఓటర్లమీద ఇందిరాగాంధీకి వున్న పలుకుబడిని కొల్లగొట్టే, గాలిని తగ్గించడంలోను, చరణ్‌సింగ్‌కు పలుకుబడివున్న ఉత్తరప్రదేశ్, హర్యానా వంటి ప్రాంతాలలో జనతాపార్టీని నిలబెట్టడంలోను, జగ్జీవన్‌రాం చాలవ్వని చేయవలసి వుంది. కాని, చేస్తారా, అన్నదే అనుమానం. అదటుంచండి!

జగ్జీవన్‌రాం చరిత్ర ఎరిగినవారెవ్వరూ ఈ హరిజన నాయకుడు జనతాపార్టీని అంటిపెట్టుకొని వుంటాడని నమ్మలేరు.

**ఈ వారం విశేషాలు**

ఆఖరిసమయంలో సీటు ఫిరాయించడం బాబూజీకి పదవిలో పెట్టిన విద్య.

అదీగాక బాబూజీ, ఇందిరాగాంధీల పుత్రరత్నాలు పదేపదే చర్చలు జరుపుతున్నారు. జయప్రకాశ్ చనిపోయినప్పుడు జగ్జీవన్‌రామ్ ఇందిరాగాంధీలు పాట్నాలో కలుసుకున్నారు కూడా! వీటికి పెద్ద ప్రాధాన్యం రాలేదుకాని, ఇటీవలంబాహాటంగా రాజీనామా తర్వాత జరుగుతున్న చర్చలు మాత్రం సందేహాస్పదంగా వున్నాయి. ఉభయ కాంగ్రెస్‌లు ఈ మాటీ గుణశీలస్యలను తమలో కలుపుకోవడానికి విశ్వ ప్రయత్నమే చేస్తున్నాయి.

—కొరవ 8 వ పేజీలో



మా తండ్రి

## యిన్నమూరి పురుషోత్తం శ్రేష్ఠిగారు

(విమల్ శిల్క్ హౌస్, నవరత్న కట్ పీసెస్)

**21-10-1979 తేది ఆదివారం**

మమ్ము దుఃఖసాగరంలో ముంచి స్వర్గస్థులైరి.

వారి ఆత్మకు

శాంతిని కలుగజేయమని భగవంతుని ప్రార్థిస్తున్నాము.

### ఉత్తర క్రియలు

| | | |
|---|---|---|
| తే 4-11-79 ది | ఆదివారం | పెదకర్మ |
| తే 5-11-79 ది | సోమవారం | పొత్తర్లు |
| తే 6-11-79 ది | మంగళవారం | వైకుంఠ సమారాధన |

నెల్లూరు దండువారివీధిలోని మా స్వగృహమున జరుగును.

—ఇట్లు—

కుమారులు : యిన్నమూరి కోటేశ్వరరావు, వెంకటేశ్వరరావు, ప్రసాదరావు, ఉదయభాస్కరరావు, కృష్ణమూర్తి, పిరాంజనేయరావు:

భార్య : యిన్నమూరి పార్వతీదేవి, కుమార్తె : యిన్నమూరి జయలక్ష్మి, కోడళ్ళు : అలివేలు, రాజేశ్వరి, సత్యవతి,

మనుమరాళ్ళు : శిరీష, రూప.

# ముక్కోణపు పోటీ

( మొదటి పేజీ కొనసాగింపు )

చేస్తుందని నాయకులు ప్రకటిస్తున్నారు. లోక్ దళ్ జనతాపార్టీల నాయకులు 1 తేదీ హైదరాబాదులో సమావేశమై నలభై రెండు స్థానాలూ పంపకాలు చేసుకుంటున్నారు. ఇందిరాకాంగ్రెస్ వరే, అన్నిస్థానాలకు అభ్యర్థులను నిర్ణయిస్తుందన్నది తెలిసిన విషయమే.

ఈ విధంగా ముక్కోణపు పోటీలు తయారుకావడం నిస్సందేహంగా ఇందిరా కాంగ్రెస్‌కే లాభదాయకం, జనతాపార్టీ చీలికవల్ల - ముఖ్యంగా రాష్ట్రంలో - ఒకే ఇల్లు రెండు భాగాలైందేకానీ, రెండు వేర్వేరు ఇళ్లు ఏర్పడలేదు పైగా ఆ చీలికలో నాయకుల్లో జరిగింది; పై స్థాయిలో జరిగింది. క్రిందిస్థాయిలో దాని ప్రభావం - ఒక్క జనసంఘీయులకు తప్ప మిగతా వారికి లేదు జనతాపార్టీకి, లోక్ దళ్‌కు మధ్య తేడా వారికి తెలియదు. ఈ రెండు పార్టీలకు పట్టుకుని వున్న వర్గం ఒకటే కావడంవల్ల ఈ ముక్కోణపు పోటీ ఆ రెండు పార్టీలకు నష్టదాయకమవుతుంది.

పైగా ఇందిరా కాంగ్రెస్ ఓట్లు ఎప్పటికీ స్థిరమైనవి చెక్కుచెదరనివి. హరిజన గిరిజనాది బలహీనవర్గాలలో ఇందిరా కాంగ్రెస్ పట్ల అభిమానం నాటికి నేటికి తరగలేదు. ఒకప్పుడు కమ్యూనిస్టు పార్టీకి పట్టుకుని వుండిన వర్గాలను ఇప్పుడు ఇందిరా కాంగ్రెస్ 'హస్త' గతం చేసుకుంది. వాటిని తన కంచుకోట లాగా రూపొందించుకొంది ఆ కోటను ఛేదించే శక్తి ప్రతిపక్షాలకు లేదన్నమాట వాస్తవం.

లోక్‌సభ ఎన్నికలు ప్రకటించిన మొదట్లో చెన్నారెడ్డిగారు రాష్ట్రంలో 42 స్థానాలను ఇందిరా కాంగ్రెస్ గెల్చుకొంటుందని అన్నారు. అప్పట్లో అది కొంత అతిశయోక్తిగా ధ్వనించింది కొందరికి. కనీసం పదిస్థానాలైనా ప్రతిపక్షాలకు దక్కకుండా పోతాయా _ అనుకున్నారు మరికొందరు. వెంగళరావు ఎంత లేదన్నా నాలుగైదు స్థానాలైనా గెల్చుకోలేక పోతారా అని ఇంకొందరు ఊహించారు ముఖాముఖి పోటీ వెంగళరావు చేస్తున్న ప్రయత్నం గట్టెక్కితే ఇందిరాకాంగ్రెస్‌కి నల్లేరుమీద నడక కాబోదని కొందరు ఏకైక గణాంక పండితులు ఊహించారు.

ఐతే ఇప్పుడా లెక్కలన్నీ తారుమారయ్యాయి. ఇప్పటి రాజకీయవాతావరణాన్ని బట్టి చూస్తే ముక్కోణపు పోటీల్లో చెన్నారెడ్డిగారి మాట అక్షరాలా నిజమవుతుందని; ఇందిరాకాంగ్రెస్‌కు నలభై రెండు స్థానాలూ లభించడం తథ్యమని కొందరు పరిశీలకులంటున్నారు.

ఎన్ని స్థానాలన్నది అటుంచితే ఈ పరిణామం నిస్సంశయంగా ఇందిరా కాంగ్రెస్ మేలుకే జరిగిందని చెప్పవచ్చు.

ఈ పరిస్థితిని అర్థం చేసుకున్నందువల్లనే ఇందిరా కాంగ్రెస్‌లోని 'అసమ్మతివాదులు' కూడా మెల్లమెల్లగా సర్దుకొంటున్నారు. చెన్నారెడ్డిపట్ల తమకున్న అక్కసును ఈ ఎన్నికల్లో వెళ్ళగక్కడంవల్ల నష్టం తమకేనని; చెన్నారెడ్డికికానీ, ఇందిరాగాంధీకికానీ కాదని వారు గుర్తించారు. "మాకు ఇందిరాగాంధీ నాయకత్వంపట్ల గాఢమైన విశ్వాసం ఉంది. ఎటువంటి పరిస్థితులలోను మేము ఆమెకు దూరంకాము; ఎవరి కారణంగానూ ఆమెను విడనాడము లోక్‌సభ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను వ్యతిరేకించడం మా ఉద్దేశంకాదు. ఎందువల్ల నష్టపోయేది ఎవరో మాకు తెలియకపోలేదు అని ఒక 'అసమ్మతి' నాయకుడు మాటల సందర్భంలో అన్నారు. చెన్నారెడ్డి పట్ల తమ వ్యతిరేకతను వెల్లడించడానికి ఇది తరుణంకాదని వారు నిర్ణయించుకున్నారు; ఇందిరాగాంధీమీద చెన్నారెడ్డికి వ్యతిరేకంగా వత్తిడి తీసుకరావడానికి ఇది సమయంకాదని వారు గుర్తించారు ఎన్నికల తర్వాత ఇందిరాగాంధి అధికారంలోకి వస్తే, అప్పుడు తమ ప్రయత్నాలు; పన్నాగాలూ కొనసాగించవచ్చునని, అప్పటిదాకా 'అస్త్రసన్యాసం' చేయడమే విజ్ఞత అని అసమ్మతివాదుల అభిప్రాయపడుతున్నారు. పైగా, తమకు చెన్నారెడ్డిపట్ల విముఖత వున్నా ఎన్నికల్లో కలిసి పనిచేసి, ఇందిరాగాంధీ వద్ద మంచిపేరు గడించుకోవాలని; ఆ విధంగా ఆమెకు మరింత సన్నిహితం కావాలని; ఆమెకోసం తాము ఏమైనా చేయడానికి సిద్ధమేనన్న అభిప్రాయం కల్గించుకోవాలని వారు ఆశిస్తున్నారు.

దానివల్ల ఏమైనా తెగుతుందా తెల్లారుతుందా అంటే, అది వేరేవిషయం; ప్రస్తుతానికి అటు ప్రతిపక్షాల సమైక్యంగా పోటీ చేయలేకపోవడం, ఇటు అసంతృప్తివాదుల కలిసిరావడం-ఈ రెండూ ఇందిరా కాంగ్రెస్‌కు కలిసివచ్చిన అదృష్టాలే. ★



29 తేదీ వావిలేటిపాడులో శాశ్వత గృహ నిర్మాణ పథకం శంకుస్థాపన ఫలకం ముందు మంత్రి జనార్దనరెడ్డి, ఎమ్మెల్సీ గునుపాటి రామచంద్రారెడ్డి, టి. వి. ఆ. ఆ. భాస్కరరావు, ఎమ్మెల్యే డాక్టర్ సుందరరామిరెడ్డి, జిల్లాపరిషత్ అధ్యక్షుడు గౌస్ మొహిద్దీన్, ఎమ్మెల్సీ శ్రీరామమూర్తి ఎమ్మెల్యే సుందరరామయ్య.

[6 వ పేజీ తరువాయి]

పెన్షన్ అందుకొంటున్న, రిటైర్డ్ డిప్యూటీ తాసిల్దారు శ్రీ ఇ. సుదర్శనం (61) 21 తేదీ హఠాత్తుగా మరణించారు. డాక్టర్ విజయమ్మ భర్త ఈయన.

## ఫోటో ఎగ్జిబిషన్

నెల్లూరు కెమెరా క్లబ్‌వారు డిసెంబరు 23 తేదీ నుంచి 25 దాకా అ. భా. స్థాయిలో ఫోటో ఎగ్జిబిషన్ నిర్వహించబోతున్నారు. ఎగ్జిబిషన్‌కు ఫోటోలు పంపేవారు డిసెంబరు 1 తేదీ లోగా కెమెరా క్లబ్ కార్యదర్శి చిరునామాకు పంపుకోవాలి. ఎగ్జిబిషన్లో గెలుపొందినవారికి బహుమతులు కూడా ఇస్తారు.

## నెల్లూరు బజారు

| | | |
|---|---|---|
| మొలగొలుకు | పుట్టి నెల్లూరు | 1100.00 |
| ,, | కోవూరు | 1050.00 |
| 2508 | | 800.00 నుండి 900.00 వరకు |
| ఐ. ఆర్. 20 | | 1000.00 |

★

మేలురకం

ఐ. ఆర్. 20 విత్తనము

1979 మే - అక్టోబరు సీజన్‌లో పండించిన మేలురకం ఐ. ఆర్. 20 వరి విత్తనములు అమ్మబడును

—వివరములకు—

కె. అనంత సత్యనారాయణ,
సన్ ఆఫ్ కె. స్వర్ణాంబగారు
విడవలూరు - 524318
కోవూరు తాలూకా - నెల్లూరు జిల్లా

Prestige ప్రెస్టీజ్

ప్రెషర్ కుక్కర్లు



ఆకర్షణీయమైన 6 టంబ్లర్ సెట్ ఉచితంగా ఇవ్వబడును

బాబు ఎలక్ట్రానిక్స్
కాపువీధి - నెల్లూరు
ఫోను 1212

కొత్తది నల్లది శక్తిగలది సూపర్

అమోఘమైన టాప్-సీల్ వాడని శక్తికి రుజువు.




20% అధిక శక్తి

అయినప్పటికీ, మార్కెట్‌లో పేరెన్నికగన్న బ్రాండు బ్యాటరీల ధరలోనే దొరుకుతుంది.
తీవ్రమైన వాతావరణ పరిస్థితుల్లో గూడా లీక్ కాకుండా, తడి తగిలినా పాడవకుండా వుండేందుకు గాను లోహపు కవచం.
ఎలక్ట్రానిక్ యంత్రంతో, ఫ్యాక్టరీనుంచి బయటకు వచ్చే ముందే పరీక్షింపబడినది.
మీ టేప్ రికార్డర్, రికార్డ్ ప్లేయర్, మల్టి బ్యాండ్ ట్రాన్సిస్టర్ కోసం.

కొత్త నిప్పో సూపర్ బ్యాటరీ

సాంకేతిక నైపుణ్యం, జపాన్ దేశపు నేషనల్ వారిది.
నిర్మాత: ఇండో నేషనల్.

# తెలుగు నిర్మాతల దృష్టి బొంబాయిమీదకు మళ్లింది!

తెలుగులోదాగా విజయాన్ని సాధించిన చిత్రాలను హిందీలో పునర్నిర్మించడానికి మన నిర్మాతలు సమాయత్తమవుతున్నారు. అగ్రశ్రేణి హీరోలతో, తెలుగుచిత్ర నిర్మాణానికి వెచ్చించే మూలధనాన్ని, హిందీ రంగంలో వినియోగిస్తే అత్యధిక లాభాలు వస్తాయని తెలుసుకున్నారు గనుకనే మన వాళ్ళకళ్ళు బొంబాయిమీద పడ్తున్నాయి.

దక్షిణ భాషా చిత్రాలకు హిందీ రంగంలో పునర్జన్మను సాధించిపెట్టిన ఘనత దాసరికే దక్కింది—స్వర్గ్ నరక్ ద్వారా.

ప్రస్తుతం ఆలుమగలు, కార్తీకదీపం, పుట్టినిల్లు.... మెట్టినిల్లు, రంగూనారౌడీ, కారతంలో ఒక అమ్మాయి, ఇదెక్కడి న్యాయం, కటకటాల రుద్రయ్య. వగైరా చిత్రాలు హిందీలో పునర్నిర్మితమవుతున్నాయి,

## సర్కస్ రాముడుకు దాసరి అబ్బాయి క్లాప్!

పత్రికలోకంలో దాసరికి, ఎన్. టి. రామారావుకు మంచిఇమేజ్‌వుంది. అయినా ఇద్దరూ కలిసి పనిచేసిన చిత్రాలు కొంచెమే. మనుషులంతా ఒక్కటే తర్వాత, అంటే ఐదేండ్ల తర్వాత ఇద్దరూ కలిసారు— దీపావళి రోజున సర్కస్ రాముడు చిత్రానికి ఆరోజు ముహూర్తం.

మనుషులంతా ఒక్కటే ప్రారంభించిన రోజున దాసరికి అబ్బాయి పుట్టాడు. ఇవ్వాళ సర్కస్ రాముడు చిత్రానికి ఆ అబ్బాయే క్లాప్ కొట్టాడు.

అన్నా రి. ఎం. ె. పార్టీ ప్రముఖుడు, విద్యార్థులకు శ్రీ కొసై చెరియన్ సర్కస్ రాముడు వర్ణచిత్రాన్ని రామారావు, దాసరి కాంబినేషన్‌తో దీపావళి రోజున ప్రారంభించారు. దీని షూటింగ్స్ బెంగుళూరు ప్యాలెస్‌లో వారంరోజులు జరిగింది. ఎన్. టి. ఆర్ ద్విపాత్రాభినయం చేస్తున్న

**విజయమ్**

ఈ చిత్రంలో సుజాత, జయప్రద నాయికలు. కథ, దర్శకత్వం మాటలు అన్నీ దాసరే.

## కేరళమీద మోజు

సినిమాల్లో యుగళగీతాల చిత్రీకరణకు ఏ కొడై కెనాల్, ఊటీ, సాతనూరునో ఎన్నుకోవడం సర్వసాధారణం. కానీ, ఇటీవల నిర్మాతల దృష్టి కాశ్మీరు, కేరళల మీద మళ్ళింది.

మొన్న 1 తేది నుంచి 9 వరకు ఏ. ఏ. కంబైన్స్‌వారి బుచ్చిబాబు వర్ణచిత్రంలోని డ్యూయెట్లు కేరళ దేశంలో చిత్రీకరిస్తున్నారు. ఆ చిత్రీకరణలో అక్కినేని, జయప్రద పాల్గొంటున్నారు: దర్శకుడు దాసరి, పలిం నృత్య దర్శకుడు.

## బాలచందర్‌తో కృష్ణంరాజు

ఒకప్పుడుపోలీన చిత్రాన్ని, ఈనడుమ ఇది కథకాదు చిత్రాన్ని అందించిన ప్రొడక్షన్ అధినేత టి విశ్వేశ్వరరావు మరో జన్మ పేరిట నూతన చిత్రం ప్రారంభించారు.

బాలచందర్ దర్శకత్వంలో కృష్ణంరాజు నటించే తొలిచిత్రం మరోజన్మ. బాలచందర్, మహాదేవన్ కలిసి పని చేస్తున్న మొదటిచిత్రం కూడా ఇదే!

జయప్రద నాయికగా నటిస్తున్న యీ చిత్రం షూటింగు రాజమండ్రిలో ఇరవై రోజులపాటు జరుగుతుంది.

## అక్కినేని చిత్రాలు

అన్నపూర్ణ స్టుడియోస్‌ను తనకోసం, తన భవిష్యత్తుకోసమే నిర్మించినట్లు ఇటీవల అక్కినేని నాగేశ్వరరావు పత్రికల వారితో అన్నారు. అమెరికాలో ఆపరేషన్ జరిగిన తర్వాత కాలం, అక్కినేనిచేత ఒక పెద్దపని చేయించింది........ మూడు మాసాలలో కోటి విలువచేసే స్టుడియో వెలిసింది!

కొత్తసంవత్సరంలో అన్నపూర్ణ స్టుడియోస్ మూడు కొత్తచిత్రాలను నిర్మించ తలపెట్టింది. అవి- దాసరి దర్శకత్వంలో నాగేశ్వరరావు నటించే చిత్రం, రాఘవేంద్రరావు దర్శకత్వంలో తానే ప్రధానపాత్ర వహించే చిత్రం, మూడవది సింగీతం దర్శకత్వంలో ఆయన లేకుండా, నిర్మించే చిత్రం.

—కొరవ 11వ పేజీలో


అన్నపూర్ణా ఇన్సెక్టిసైడ్స్ ఇండస్ట్రీస్ వారి

లయన్ బ్రాండ్

ANNAPOORNA INSECTICIDES INDUSTRIES NELLORE-4

బి. హెచ్. సి. 10%

వాడి పైర్లకు వచ్చు తెగుళ్ళు, పైర్లను నాశనంచేసే క్రిములనుండి మీ పైర్లను కాపాడుకోండి; అధిక దిగుబడులను పొందండి.

—అన్ని ఎరువుల అంగళ్ళలోను దొరకును—

అన్నపూర్ణా ఇన్సెక్టిసైడ్స్ ఇండస్ట్రీస్

ఇండస్ట్రియల్ ఎస్టేట్ : నెల్లూరు-524004

PHONE : 1539


# నెల్లూరుజిల్లాలో రైళ్ల రాకపోకలు

అక్టోబరు 1 తేది నుంచి నెల్లూరు గూడూరు, కావలి స్టేషన్లకు రైళ్ళ రాకపోకల వివరాలు ఇవి—

## మద్రాసునుండి వచ్చేరైళ్లు

| రైలు | | గూడూరు | నెల్లూరు | కావలి |
|---|---|---|---|---|
| హౌరా మెయిల్ | రా. | 12-40 | 1-20 | — |
| | | 12-45 | 1-25 | |
| జయంతి జనతా | రా. | 1-55 | 2-32 | — |
| | | 1-57 | 2-34 | |
| తిరుపతి-కాకినాడ | రా. | 2-15 | 3-30 | 5-33 |
| పాసింజరు | | 2-35 | 3-40 | |
| పార్సిల్ ప్యాసింజరు | ఉ. | 5-00 | 7-35 | 9-47 |
| | | 6-40 | 7-45 | |
| హౌరా జనతా | మ. | 11-35 | 12-30 | 1-56 |
| | | 11-55 | 12-45 | |
| లింక్ | మ. | 1-20 | 2-05 | 3-18 |
| | | 1-30 | 2-10 | |
| పూరీ ఎక్స్‌ప్రెస్ | మ. | 2-20 | 3-00 | 4-08 |
| | | 2-25 | 3-05 | |
| గూడూరు-ఒంగోలు | సా. | 5-15 | 6-10 | 8-50 |
| ప్యాసింజరు | | | 6-30 | |
| జమ్ముతావి | సా. | 5-35 | 6-25 | 8-01 |
| | | 5-55 | 6-45 | |
| హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్ | రా: | 7-10 | 7-50 | 9-03 |
| | | 7-15 | 8-00 | |
| బొకారొ | సా: | 6-20 | 7-05 | 8-38 |
| | | 6-35 | 7-20 | |
| జి. టి. | రా: | 9-25 | 10-03 | — |
| | | 9-30 | 10-03 | |
| తిరుమల | రా: | 9-50 | 10-40 | 11-56 |
| | | 10-05 | 10-45 | |
| సర్కార్ | రా: | 10-30 | 11-25 | 12-41 |
| | | 10-50 | 11-30 | |

## మద్రాసువైపు వెళ్లే రైళ్లు

| రైలు | | కావలి | | నెల్లూరు | గూడూరు |
|---|---|---|---|---|---|
| బొకారొ | ఉ. | 5-59 | | 7-25 | 8-00 |
| | | | | 7-30 | 8-15 |
| జి టి. | | — | ఉ. | 5-00 | 6-05 |
| | | | | 5-05 | 6-10 |
| ఒంగోలు-గూడూరు | ఉ. | 6-22 | | 8-10 | 9-35 |
| ప్యాసింజరు | | | | 8-20 | |
| పూరీ ఎక్స్‌ప్రెస్ | ఉ | 10-15 | | 11-25 | 12-25 |
| | | | | 11-30 | 12-40 |
| లింక్ | మ. | 11-19 | | 12-40 | 1-50 |
| | | | | 12-45 | 2-05 |
| హౌరాజనతా | మ. | 12-04 | | 1-30 | 2-05 |
| | | | | 1-35 | 2-20 |
| జమ్మూతావి | సా. | 4-00 | | 5-40 | 6-50 |
| | | | | 5-45 | 7-00 |
| కాకినాడ-తిరుపతి | రా. | 10-05 | | 12-15 | 2-30 |
| పాసింజరు | | | | 12-25 | 2-55 |
| జయంతి జనతా | | — | రా: | 7-58 | 9-15 |
| | | | | 8-00 | 9-17 |
| సర్కార్ | రా. | 1-00 | | 2-15 | 3-25 |
| | | | | 2-20 | 3-45 |
| హౌరామెయిల్ | | — | రా. | 1-00 | 2-15 |
| | | | | 1-05 | 2-20 |
| తిరుమల | రా. | 1-50 | | 3-10 | 5-00 |
| | | | | 3-15 | 5-15 |
| హైదరాబాదు | రా. | 2-35 | | 3-30 | 4-30 |
| | | | | 3-33 | 4-35 |

